ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం । 30 । జూన్ । 2025 పేజీలు 7




### ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ సంస్థలు సైతం

# నిజామాబాద్‌లోనే

అంతర్జాతీయ స్థాయిలో
పసుపు పంట ఎగుమతులు జరిగేలా కృషి

2



# రాష్ట్రంలో అధికారం మారినా

# అవినీతి పోలేదు




**తెలంగాణలో బీజేపీ అధికారంలో రావడం పక్కా**

**కిసాన్ సమ్మాన్ సభలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా**

3







"గతంలో తెలంగాణ బీఆర్ఎస్ కు ఏటీఎంగా ఉండేది. ఇప్పుడు కాంగ్రెస్ ఢిల్లీకి ఏటీఎంగా మారింది. రాష్ట్రంలో అధికారం మారినా అవినీతి మారలేదు. రాబోయే రోజుల్లో తెలంగాణ బీజేపీ అధికారంలోకి రావడం పక్కా"

– కేంద్ర హెూంమంత్రి షా




# ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ సంస్థలు సైతం

# నిజామాబాద్‌లోనే

## అంతర్జాతీయ స్థాయిలో పసుపు పంట ఎగుమతులు జరిగేలా కృషి

**హామీ నిలబెట్టుకున్నాం**
**కేంద్ర హెూం మంత్రి అమిత్ షా**
**హాజరైన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్**
**రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క**
**జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం**

నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 29 : తెలంగాణ ప్రాంత పసుపు రైతులకు చేసిన వాగ్దానం మేరకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసిందని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అధిక విస్తీర్ణంలో పసుపు పండించే నిజామాబాద్ జిల్లాలో బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు, ఇదే జిల్లాకు చెందిన రైతు బిడ్డ పల్లె గంగారెడ్డిని బోర్డు చైర్మన్ గా నియమించామని గుర్తు చేశారు. నిజామాబాద్ లో నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదివారం అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ధనసరి అనసూయ సీతక్క, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పసుపు బోర్డు వైస్ చైర్మన్ భవాని, ఇతర ఉన్నతాధికారులు, కార్పొరేషన్ల చైర్మన్లు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవ సంరంభంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా బస్వా గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, పసుపు బోర్డు కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసే అవకాశం దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానని హర్షం వెలిబుచ్చారు. ఆహార పదార్థాలలోనే కాకుండా, శుభ కార్యాలలో, ఔషధ తయారీలలో విరివిగా వినియోగించే పసుపు పంటను నిజామాబాద్ జిల్లా రైతాంగం అధికంగా సాగు చేస్తోందని, అందుకే ఈ ప్రాంత రైతుల ఆకాంక్షను గౌరవిస్తూ ప్రధాని మోదీ నిజామాబాద్ లో పసుపు బోర్డును నెలకొల్పారని అన్నారు. నిజానికి 2023 లోనే బోర్డు ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, ఈ ఏడాది ఆరంభంలో కేంద్రం పసుపు బోర్డు ప్రకటన చేసిందని, ఇప్పుడు బోర్డు కార్యాలయాన్ని కూడా ప్రారంభించిందని అమిత్ షా వెల్లడించారు. పసుపు సాగు ద్వారా యావత్ దేశంలోని ప్రజలందరికీ ఆరోగ్యాన్ని పంచుతూ, దేశ సమృద్ధికి పాటుపడుతున్న పసుపు రైతులకు అండగా నిలవాలని సంకల్పంతోనే కేంద్రం బోర్డును ఏర్పాటు చేసిందన్నారు. దేశంలోనే అత్యధికంగా నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల్, కామారెడ్డి జిల్లాలలో పసుపు పంట సాగు చేస్తున్నారని అమిత్ షా గుర్తు చేశారు. అనేక దశాబ్దాలుగా ఈ పంట పండిస్తున్నప్పటికీ పసుపు రైతులకు జాతీయ అంతర్జాతీయ మార్కెట్ కు అనుగుణంగా లాభాలు సమకూరడం లేదని అన్నారు. ప్రస్తుతం బోర్డు ఏర్పాటు వల్ల పసుపు రైతులకు ఇప్పుడు అందుతున్న మద్దతు ధర కంటే రానున్న రెండు మూడు సంవత్సరాల కాలంలోనే క్వింటాలుకు అదనంగా కనీసం రూ. 7000 వరకు ఎక్కువ ధర లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు ద్వారా రైతులకు నాణ్యమైన పంటను సాగు చేసేలా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు మార్కెటింగ్, ఎగుమతులు, బ్రాండింగ్ వంటి వాటిని మెరుగుపరచడం జరుగుతుందని, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు. 2030 వరకు అంతర్జాతీయ స్థాయిలో ఒక మిలియన్ డాలర్ల విలువ చేసే పసుపు ఉత్పత్తులను ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అమిత్ షా వెల్లడించారు. అంతర్జాతీయ ఎగుమతుల వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ కో-ఆపరేటివ్ ఎక్స్ పోర్ట్ లిమిటెడ్, ఆర్గానిక్ పంటను ప్రోత్సహించేందుకు భారత్ ఆర్గానిక్ కో-ఆపరేటివ్ ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ సంస్థలను నెలకొల్పిందని గుర్తు చేశారు. ఈ ప్రాంత పసుపు రైతులకు మరింత మేలు చేకూరేలా ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ సంస్థల శాఖలను నిజామాబాద్ లో కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

## పసుపు రైతుల కల నెరవేర్చిన కేంద్రానికి ధన్యవాదాలు : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలంగాణ ప్రాంత పసుపు రైతుల చిరకాల వాంఛను గుర్తించి పసుపు బోర్డును ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. అత్యధిక విస్తీర్ణంలో పసుపు సాగు చేసే నిజామాబాద్ జిల్లాలో బోర్డును నెలకొల్పడం వల్ల ఈ ప్రాంత రైతుల పోరాటం ఫలించినట్లయ్యిందని అన్నారు. జాతీయ పసుపు బోర్డుతో నిజామాబాద్ జిల్లా ప్రతిష్ట మరింతగా ఇనుమడిస్తుందని, పసుపు రైతులకు ఇతోధికంగా మేలు జరుగుతుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ బోర్డు ఏర్పాటు పసుపు పంట ఎగుమతులు, ఆధునాతన సాగు విధానాలు, యాంత్రీకరణ, సరికొత్త పరిశోధనలు, మెరుగైన మార్కెటింగ్ వంటి వసతులతో పసుపు రైతులకు ప్రయోజనం కలిగేలా కేంద్రం పూర్తిస్థాయిలో బోర్డు ద్వారా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు తెలంగాణ రైతాంగానికి కావాల్సిన సహాయ సహకారాలను కేంద్రం అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమమే పరమావధిగా పాలన సాగిస్తోందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ రైతాంగ ప్రయోజనాల కోసం ఏడాది కాలంలోనే తమ ప్రభుత్వం రూ. లక్ష కోట్ల వరకు వెచ్చించిందని వెల్లడించారు. అంతకుముందు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి స్వాగతోపన్యాసం చేశారు. పసుపు బోర్డును ఏర్పాటు చేస్తూ, నిజామాబాద్ లో నెలకొల్పిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి పసుపు రైతుల పక్షాన ధన్యవాదాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## గ్రామదేవతలకు బోనాలు

**నాగిరెడ్డిపేట్,జూన్29(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం గ్రామంలో ఆదివారం గ్రామ దేవతలకు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా గ్రామ దేవతలు అయిన దుర్గమ్మ,నల్ల పోచమ్మ,ఎల్లమ్మ,గంగమ్మ,దేవతలకు గ్రామస్తులంతా కలిసి అలంకరించిన ఇంటికో బోనం చొప్పున ఉత్సవాలను డప్పు చప్పుళ్ల,డీజే సప్పుళ్ల, శివసత్తుల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని, అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆషాఢ మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా గ్రామ దేవతలకు బోనాల పండుగను నిర్వహించినట్లు గ్రామస్థులు తెలిపారు.ఎటువంటి అవంచానియ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్త్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బాపురావు,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏముల కిరణ్,సొసైటీ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య,గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ నర్సాగౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, టేకులపల్లి మల్లారెడ్డి, ఏముల సంగమేశ్వర్, నరసింహారెడ్డి,జగన్ రెడ్డి యాదగౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,కుల సంఘాల పెద్దలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మంత్రి సీతక్కను కలిసిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి

**ఇందల్వాయి ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా తొలిసారిగా రావడంతో నిజామాబాద్ క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి మంత్రి సీతక్క దృష్టికి ముదిరాజుల పట్ల ప్రభుత్వపరంగా అన్ని విధాల కృషి చేయాలని కోరారు. అలాగే రిజర్వేషన్లలో సైతం తమకు న్యాయం చేయాలని కోరారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ సత్వరమే ముదిరాజులకు రానున్న రోజులలో మంచి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె అన్నారు

## 11 వేల రూపాయలు సహాయం

**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన యువతరం యూత్ సభ్యులు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న గౌరు రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం రూపంలో ఆదివారం పదకొండు వేల రూపాయలు అందజేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గౌరు రమేష్ చికిత్స పొందుతున్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సాయం చేయడానికి పెద్ద మనసుతో మరికొందరు ఆర్థిక సాయం చేయాలని యువకులు కోరారు. ఈ కార్యక్రమంలో యువతరం యూత్ సభ్యులు తుప్ప సాయిబాబా,కమ్మరి శివ, ఎరుకల దేవేందర్, కటికల గంగాధర్, కేపీ గంగారం,కమ్మరి పెద్ద కాశిరాం, పాశం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.









# రాష్ట్రంలో అధికారం మారినా.. అవినీతి పోలేదు

## తెలంగాణలో బీజేపీ అధికారంలో రావడం పక్కా

## కిసాన్ సమ్మాన్ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా

నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 29 : ఇక మీదట ఇందూరు పసుపు విశ్వవ్యాప్తం అవుతుందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభించిన అనంతరం పాలిటెక్నిక్ గ్రౌండ్లో జరిగిన కిసాన్ సమ్మాన్ బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడారు. నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రధాని మోదీ గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారన్నారు. మోదీ మాట ఇచ్చారంటే తప్పకుండా నెరవేరుస్తామని చెప్పారు. బోర్డు ఏర్పాటుతో ఇక ఎప్పటికీ పసుపు రేటు పడిపోదని అమిత్ షా పసుపు రైతులకు భరోసా ఇచ్చారు. అలాగే పసుపు ఎగుమతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు.

పసుపు బోర్డు ద్వారా మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగు పరుస్తామన్నారు. పసుపు మార్కెటింగ్, ఎగుమతు కోసం కొత్త వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మూడు నాలుగు సంవత్సరాల్లోనే నిజామాబాద్ పసుపు ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి అవుతుందని చెప్పారు. ఆర్గానిక్ పసుపు ఉత్పత్తితో పాటు మార్కెటింగ్కు కేంద్రం కృషి చేస్తోందన్నారు. భారత్ ఆర్గానిక్ కో ఆపరేటివ్ లిమిటెడ్

శాఖలు నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేస్తామన్నారు. వీటి ద్వారా పసుపు ఎగుమతులు పెంచుతామని అమిత్ షా పేర్కొన్నారు.

### పాకిస్తాన్ కు దీటైన జవాబు

ఉరి, పుల్వామా, పహల్గామ్ దాడులకు దీటైన బదులు ఇచ్చామని అమిత్ షా తెలిపారు. పదేళ్లలో మూడు సార్లు పాకిస్తాన్ పై భారత్ దాడి చేసిందని చెప్పారు. సర్జికల్ స్ట్రైక్, ఎయిర్ స్ట్రైక్ చేశామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ గడ్డపైకి వెళ్లివారిపై దాడి చేశామన్నారు. పాకిస్తాన్లోని ఉగ్రవాదుల హెడ్ క్వార్టర్లను భారత సైన్యం ధ్వంసం చేసిందన్నారు. అంతేకాకుండా కీలక టెర్రరిస్టులను మట్టుబెట్టిందని పేర్కొన్నారు. కానీ రాహుల్ గాంధీ బాబా ఆధారాలు అడుగుతున్నారన్నారు. పాకిస్తాన్ మాట రాహుల్ గాంధీ నోట వస్తోందన్నారు. మరోపక్క దేశంలో 2026 వరకు నక్సలిజాన్ని అంతం చేస్తామని అమిత్ షా స్పష్టం చేశారు. దశాబ్దాలుగా నక్సలిజం గిరిజన ప్రాంతల్లో అడ్డుకుంటోందన్నారు. మావోయిస్టులను అంతం చేయాలా వద్దా మీరే చెప్పండి అని ప్రేక్షకులను అడిగారు. మావోయిస్టులు వెంటనే హత్యాకాండ విడిచి తక్షణం లొంగిపోవాలని, ప్రజలలో కలిసి పని చేయాలని సూచించారు.

### అవినీతి బీఆర్ఎస్...

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో ఎంతో అవినీతి జరిగిందని అమిత్ షా అన్నారు. ధరణి, కాళేశ్వరం, సింగరేణి నియామకాలు, టీఎస్పీఎస్సీ పేరిట కోట్లు కొల్లగొట్టిందని ఆరోపించారు. బీఆర్ఎస్ అవినీతి వద్దనుకొని ప్రజలు కాంగ్రెస్కు అధికారం అప్పగించారన్నారు. కానీ రేవంత్రెడ్డి ప్రభుత్వం బీఆర్ ఎస్ అవినీతిపై ఒక్క కేసు కూడా నమోదు చేయడం లేదన్నారు. ప్రస్తుతం రేవంత్ సర్కారు కూడా అవినీతి మయంగా మారిందని విమర్శించారు. గతంలో తెలంగాణ బీఆర్ఎస్ కు ఏటీఎంగా ఉండేదని, ఇప్పుడు కాంగ్రెస్ ఢిల్లీకి ఏటీఎంగా మారిందన్నారు. రాష్ట్రంలో అధికారం మారినా అవినీతి మారలేదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని అన్నారు. ఈ కార్యమంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఎంపీలు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యేలు దంపాల్ సూర్య నారాయణ, రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ పసుపు రైతులకు

# సువర్ణ యుగం

### కేంద్ర హెూం మంత్రి అమిత్ షా

### కేంద్ర మంత్రి చేతుల మీదుగా జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం

**(నిజామాబాద్ ప్రతినిధి):** తెలంగాణ పసుపు రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టి, నిజామాబాద్లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి 'సువర్ణ యుగం' తీసుకొచ్చిందని కేంద్ర హెూం మంత్రి అమిత్షా అన్నారు. ఆదివారం నిజామాబాద్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన బోర్డు కార్యాలయాన్ని ఆయన అట్టహాసంగా ప్రారంభించారు. 2023లోనే ఈ బోర్డు ఏర్పాటు ప్రక్రియ మొదలై, ఈ ఏడాది ఆరంభంలో కేంద్రం అధికారికంగా ప్రకటించిందని తెలిపారు. "ఇప్పుడు కార్యాలయం ప్రారంభమవడం ఈ ప్రాంతానికి చారిత్రక ఘట్టం," అని అభిప్రాయపడ్డారు.

**రైతులకు లాభం కలిగే విధానం...**

బోర్డు ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఆధునిక సాగు సాంకేతికత, శిక్షణ, పరిశోధనలూ అందుతాయి.ఇకపై దళార్ల ప్రాబల్యం లేకుండా నేరుగా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది. రాబోయే 2%–%3 ఏళ్లలో పసుపు క్వింటాకు కనీసం రూ.7,000 అదనపు లాభం వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2030 నాటికి పసుపు ఉత్పత్తులను కనీసం ఒక మిలియన్ డాలర్ల వరకు అంతర్జాతీయంగా ఎగుమతి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

**ఎగుమతులకు కొత్త దిశ**

పసుపు ఎగుమతుల కోసం భారత్ కోఆపరేటివ్ ఎక్స్పోర్ట్ లిమిటెడ్, భారత్ ఆర్గానిక్ ఎక్స్పోర్ట్ లిమిటెడ్ సంస్థలను ఇప్పటికే కేంద్రం ఏర్పాటు చేసింది. వీటి శాఖలను నిజామాబాద్లో కూడా ప్రారంభించి, ఇక్కడి పసుపును నేరుగా యూరప్, అమెరికా, గల్ఫ్ దేశాలకు ఎగుమతి చేయడం లక్ష్యమని చెప్పారు.

**మంత్రుల కృతజ్ఞతలు**

రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,"నిజామాబాద్ రైతుల దీర్ఘకాల వాంఛను గమనించి కేంద్రం బోర్డు ఏర్పాటు చేసింది. దీని వల్ల వారి ఆదాయం పెరుగుతుంది, జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి," అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమాన్ని ముఖ్యంగా పరిగణిస్తూ పాలన కొనసాగిస్తున్నారని, కష్టకాలంలోనూ ఏడాదిలో రాష్ట్రం సుమారు రూ. లక్ష కోట్ల వరకు వెచ్చించిందని చెప్పారు. మరింత ఆధునిక సాగు, పరిశోధనలు, యాంత్రీకరణ, మార్కెటింగ్ కోసం బోర్డు మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు.

**ముఖ్యులు హాజరు.....**

ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, వైస్ చైర్మన్ భవాని, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, డా. భూపతి రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, ఇతర అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అమిత్ షాకు ఘన స్వాగతం

**నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 29 :** నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కేంద్ర హెూం మంత్రి మధ్యాహ్నం 2.15 గంటలకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్)కు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అమిత్ షాకు బొకేలు అంధించి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అమిత్ షా వెంట హెలికాప్టర్ లో నిజామాబాద్ కు విచ్చేయగా, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జాతీయ నాయకులు కే.లక్ష్మణ్, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితరులు అమిత్ షాకు సాదర స్వాగతం పలికారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రత్యేక కాన్వాయ్ లో కేంద్ర హెూం మంత్రి వినాయక నగర్ చేరుకుని నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. అక్కడి నుండి కాన్వాయ్ ద్వారా బస్వా గార్డెన్ చేరుకుని, పసుపు బోర్డు ప్రారంభోత్సవ సమావేశంలో పాల్గొని పసుపు రైతులు, బోర్డు అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, పసుపు బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అధికారికంగా పాల్గొన్న కార్యక్రమాలకు ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# పూర్వ విద్యార్థులకు ఆత్మీయ సమ్మేళనం





**దోమకొండ ప్రజాజ్యోతి జూన్ 29.** దోమకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల చెంది 1984, 85 సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుత నిర్వహిస్తున్న విధులతోపాటు వారి కుటుంబాల ప్రస్తుత నిర్వహణ తదితరాంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని జ్ఞాపికలను అందజేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను వారిని సన్మానించి జ్ఞాపికలను అందించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసుకొని తిరిగి పరిచయాలు చేసుకున్నారు. నాటి గురువులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం విందులో పాల్గొని సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో నాటి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

**రాజంపేట జూన్ 29 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సోమవారం రాజంపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పర్యటించనున్నారు. ఆయన పర్యటనలో రాజంపేట పొందుర్తి, తలమడ్ల, శివాయిపల్లి, పెద్దపల్లి, ఆరేపల్లి, ఆరేపల్లి తండా గ్రామాలను సందర్శిస్తారు. ఈ సందర్భంగా పలు కుల సంఘాల భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగనున్నాయి. ఎమ్మెల్యే పర్యటన విజయవంతం కావాలని బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు ఐక్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. సంపత్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన వసతులు కల్పించేందుకు ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారు. ప్రతి కార్యకర్త, ప్రతి కుల సంఘ నాయకుడు సమన్వయం సాధించి పర్యటనను సఫలీకరించాలి, అని తెలిపారు. పాల్గొననున్న గ్రామస్థులు, నాయకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లను కొనసాగిస్తున్నారు. పర్యటన సందర్భంగా అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారం పై స్థానికులతో ఎమ్మెల్యే చర్చించే అవకాశం ఉందని సమాచారం.



## భూలక్ష్మి, మహాలక్ష్మి అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే

**దోమకొండ ప్రజాజ్యోతి జూన్ 29.** దోమకొండ మండల కేంద్రంలోని భూలక్ష్మి దేవి, మహాలక్ష్మి దేవిలా ఆలయాన్ని ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. వేద బ్రాహ్మణుల మంత్రోత్సవాల మధ్య పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయన సొంత నిధులతో చేసిన పనులను ప్రారంభించారు. ఆలయాల అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ వారు ఘనంగా శాలువాలతో సత్కరించారు. తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని ఆయన కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## మంత్రి సీతక్కకు స్వాగతం

**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కాంగ్రెస్ నాయకులు మంత్రి సీతక్కగు ఘన స్వాగతం పలికారు నిజామాబాద్ జిల్లా ఇంచార్జి సీతక్క ను కలిసి స్వాగతం పలికిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి తో పాటు టిపిసిసి డెలిగేట్ , నిర్మల్ జిల్లా పరిశీలకుడు శేఖర్ గౌడ్ శాలువతో సన్మానించారు.నిజామాబాద్ లో ఆదివారం జాతీయ పసుపు బోర్డు కార్యాలయము ప్రారంభోత్సవ కార్య క్రమంలో, అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు బస్వా గార్డెన్స్ లో పసుపు రైతులతో జరిగే జాతీయ పసుపు బోర్డు ఆధ్వర్యంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు.దనసరి. అనసూయ సీతక్క నూతనంగా జిల్లా ఇంఛార్జి మంత్రిగా నియమితులైన తర్వాత మొదటి సారి జిల్లాకు విచ్చేస్తున్నారు.వీరి వెంట తుమ్మల. నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ మంత్రివర్యులను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే పుష్ప గుచమ అందించి ఆహ్వానించారు.

## కేంద్ర హోంమంత్రి పర్యటనకు తరలిన బీజేపీ శ్రేణులు



**ఇందల్వాయి, మండల ప్రజా జ్యోతి న్యూస్** నిజామాబాద్ జిల్లాకు కేంద్ర హోంశాఖ మంత్రి పర్యటన ఉన్నందున ఇందల్వాయి మండలం నుండి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మహిళలు, నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.అనంతరం మీడియాతో మండల అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు రావడానికి ప్రధాని నరేంద్ర మోదీ,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి వలన సాధ్యమైంది అన్నారు. గతంలో రైతులకు పసుపు గిట్టుబాటు ధర ఉండేది కాదన్నారు,నేడు పసుపు బోర్డు నిజామాబాద్ జిల్లాకు రావడంతో రైతులకు అన్ని విధాల గిట్టుబాటు ధర కల్పించేందుకు భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందన్నారు. పసుపు బోర్డు నిజామాబాద్ జిల్లాకు కేటాయించడం పట్ల రైతులలో ఆనందం వ్యక్తమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు సవిత,బిజెపి నాయకులు, ఉంగరాల శ్రీను, భాస్కర్ రాజు నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



### రజక సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ బోనాల వేడుకలు

రాజంపేట, జూన్ 29 (ప్రజా జ్యోతి) ఆషాఢ మాసం సందర్భంగా రాజంపేట మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో గ్రామదేవతలకు బోనాలు సమర్పించే కార్యక్రమం ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు చేతిలో బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని, అమ్మవారికి దీపధూప నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు. మేళతాళాల మధ్య జరిగిన ఈ వేడుకలో పౌరాణిక శబ్దాలు మార్మోగగా, ఆలయ ప్రాంగణంలో గ్రామదేవతలకు మేకలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రకృతి కోనేలో, చెట్ల నీడల మధ్య భక్తులు సంఘబంధంతో సమూహ భోజనం చేశారు. ఈ భక్తిపూరిత వాతావరణం వేడుకలను మరింత విశిష్టం చేసింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు బద్రిస్వామి, ఉపాధ్యక్షులు గడ్డమీది యాదయ్య, సలహాదారు సల్లగారిగే నారాయణ, కోశాధికారి తలమడ్ల భూమయ్య, సభ్యులు తలమడ్ల అంజవ్వ, గడ్డమీది లావణ్య, బకోల శివలక్ష్మి, సంఘ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




### బాన్సువాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమావేశం

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 29.**ఆదివారం బాన్సువాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం రివ్యూ మీటింగ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ అమృత జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి , బాన్సువాడ మునిసిపల్ కౌన్సిలర్ కాసుల రోహిత్ , బాన్సువాడ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్ ,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ,నేమాని రఘు ,మండల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.



### భూలక్ష్మి, మహాలక్ష్మి దేవీలకు బోనాలు

**దోమకొండ ప్రజాజ్యోతి జూన్ 29.**దోమకొండ మండల కేంద్రంలో శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి దేవి లకు ఆదివారం బోనాలు సమర్పించారు. మండల కేంద్రంలో ని సమాధి గడ్డ ప్రాంతంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భూలక్ష్మి మహాలక్ష్మి దేవి లకు ప్రతి ఏటా మాదిరిగా ఈ సంవత్సరం బోనాలను సమర్పించారు. అమ్మవారికి అభిషేకాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించారు. ఆలయం కు వచ్చిన భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, దోమకొండ ప్రజలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రక్తదాన శిబిరానికి స్పందన

**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూన్ 29.** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ 12 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఐవిఎఫ్ సికింద్రాబాద్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన బెలిదె రవికుమార్ మరియు సభ్యులందరినీ అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐవిఎఫ్ 12వ వార్షికోత్సవం సందర్భంగా విజయవంతంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్న ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను అభినందించడం జరిగింది.మూడు వేల యూనిట్ల రక్తాన్ని తలసేమియా చిన్నారుల కోసం అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర కమిటీ నాయకులు పబ్బ చంద్రశేఖర్, కటకం శ్రీనివాస్,డాక్టర్ నీల శ్రీధర్,ఐవిఎఫ్ సికింద్రాబాద్ జోన్ నాయకులు తిరువీధి ప్రభాకర్, నాగమల్ల సురేందర్ గుండా శ్రీనివాస్,కూనిశెట్టి వెంకటేశ్వరరావు, కొమ్మూరి భాస్కర్, బూశెట్టి శ్రీనివాస్, ఉప్పల వేణుగోపాల్, కోలా సురేష్, గంగాధర్ లు పాల్గొనడం జరిగింది.



## మాదిగ సేవా సమితి ఆధ్వర్యంలో తీర్మానాల ఆమోదం

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ 29:** కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంగని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో ఎవరైనా చనిపోయినప్పుడు వారి కుటుంబానికి 30 వేల రూపాయలు ఆర్థికంగా సహాయం చేయాలని, ఎవరిదైనా ఇల్లు కాలి పోయినప్పుడు ఒక పదివేల రూపాయలు, పిల్లల పెళ్లిళ్ల కోసం పుస్తే మెట్టెలు సహాయం చేయాలని, హాస్పిటల్లో యాక్సిడెంట్ లేదా అనారోగ్య సమస్యలతో అడ్మిట్ అయి ట్రీట్మెంట్ తీసుకునే సమయాలలో పదివేల రూపాయలు, మరియు ట్రీట్మెంట్ తీసుకొని అదే మనిషి చనిపోయినప్పుడు ఇంకా 20 వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని తీర్మానం చేశాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లుఫరీద్ పెట్ బట్ట రాజు సన్నపల్లి శంకర్ జి, సింగరాయపల్లి శివోల్ల శ్రీకాంత్, సింగరాయపల్లి శివోల్ల మల్లేష్, సింగరాయపల్లి తెడ్డు రాజనర్సు భవానిపేట్ గంగని రాజేందర్, గర్గుల్ చిట్టపురం శంకర్ కన్నపురం డప్పు రాజనర్సుకన్నపురం శాగ నవీన్ కన్నపురం జానీతిమ్మక్పల్లి గొర్రె రాములు తిప్పాపూర్ తుడుం పోచయ్య జంగంపల్లి లస్కర్ రాజు కృష్ణాజివాడి బందెల సంజీవ్ నరసన్నపల్లి ఏలూరి బాలయ్య మాదిగ సేవా సమితి.

## హుండీ లెక్కింపు



**ప్రజా జ్యోతి బీర్కూర్ జూన్ 29.** బీర్కూర్ మండలంలో గల హనుమాన్ ఆలయం హుండీ లెక్కించడం జరిగింది. 1,29,200రూపాయలు హుండీ ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు లింగం గురుస్వామి తెలిపారు.కొట్టూరి ప్రవీణ్, దారం నాగరాజు, మహాజన్ కుమార్, కంటం బాలు, రాజు యాదవ్, మహాజన్ సంతోష్,గోసం బాబులల్, నరేందర్ గౌడ్, దౌతపురం రాజు, నర్సింలు భక్తులు పాల్గొన్నారు.

### శిలాఫలకం ధ్వంసమైనా..

# పట్టించుకోని అధికారులు

**బీఆర్ఎస్ నేతల ఆగ్రహం.. ఏఈతో ఫోన్‌లో సంభాషణ**

**కాంట్రాక్టర్ ఆజాగ్రత్త వల్లే ఇలా జరిగిందన్న ఏఈ... పునర్నిర్మిస్తామని వెల్లడి**

**వారం రోజుల్లో నిర్మాణం చేయకుంటే ఆందోళన చేపడుతామన్న నాయకులు**



రామారెడ్డి జూన్ 29 (ప్రజా జ్యోతి)

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకం ధ్వంసమై రెండు వారాలైనా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని సదశివానగర్ మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆ ప్రాంతాన్ని వారు పరిశీలించారు. అందుకు గల కారణాలు స్థానికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. వెంటనే మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, సదాశివ నగర్ మాజీ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డిలు.. పంచాయతీరాజ్ ఏఈ తో ఫోన్లో మాట్లాడారు. కనీసం ధ్వంసమైనా శిలాఫలకం పక్కకు తీయకపోవడం ఏంటని ప్రశ్నించారు. రోడ్డు కాంట్రాక్టర్ పనులు చేసేటప్పుడు ధ్వంసమైందని త్వరలోనే దాన్ని నిర్మిస్తామని ఆయన జవాబునిచ్చారు. వారం రోజుల్లోగా నిర్మించకపోతే ఆందోళన చేపడతామని నాయకులు హెచ్చరించారు. పలు అభివృద్ధి పనుల నిమత్తం నాటి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఈ శిలాఫలకం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ రైతు విభాగం ఉపాధ్యక్షుడు గాదారి అశోక్ రెడ్డి, మాజీ కొ అప్షన్ సభ్యులు అల్తాఫ్ నాయిని సాయన్న మాజీ బిఆర్ఎస్ అధ్యక్షుడు బాల్రెడ్డి,వంగిటి రమేష్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ డాకయ్య వార్డు మెంబర్ సంతోష్ రెడ్డి,సాకలి రాజయ్య,గణేష్ కొమ్ము సాయిలు, కోరి స్వామి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాటీవీ చానల్ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నాం

**జిల్లా పరిషత్ మాజీ ఫోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి**



**రామారెడ్డి జూన్ 29 (ప్రజా జ్యోతి)** మహా న్యూస్ కార్యాలయం పై బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆదివారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెల్లారితే కాంగ్రెస్ పార్టీపై దుమ్మెత్తి పోస్తున్న కేటీఆర్, హరీష్ రావులకు ఈ ఘటన పై మాట్లాడడానికి మాటలు రావడం లేదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ తో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో మీ పార్టీని ప్రజలు బొంద పెట్టిన గాని మీకు గుణపాఠం రావడం లేదని బిఆర్ఎస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. పత్రిక స్వేచ్ఛను మొదటి నుంచే బిఆర్ఎస్ పార్టీ హరిస్తుందని,ఇది ప్రజాస్వామ్య పద్ధతి కాదని, పత్రిక ప్రజలకు ప్రభుత్వంతో పాటు పార్టీలకు వారధిగా పనిచేస్తుందని గమనించి ఇకనైనా ప్రజాస్వామ్య బద్ధంగా మెదులుకోవాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఇలాంటి ఘటనలో మరోసారి పునరావతమవుతే చట్టపరంగా మీపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫోన్ టాంపరింగ్ పాల్పడి ఎందరో చావులకు కారకులై, ఎన్నో కుటుంబాలను ఆగం చేసిన మిమ్ములను ఉరితీసిన తప్పేం లేదు అని ధ్వజమెత్తారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**పాల్వంచ ప్రజాజ్యోతి జూన్ 29.** పాల్వంచ మండలం పరిదీ పేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల కు చెందిన 2000, 2001 సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అప్పటి పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను అప్పటి తోటి విద్యార్థులతో గుర్తు చేసుకున్నారు. విద్యాభ్యాసం చేసే చిన్ననాటి జ్ఞాపకాలను వేసుకుంటూ ఒకరికొకరు పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుతం వారు చేస్తున్న పనులతో పాటు వారి కుటుంబాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తానికి ఒకరికొకరు క్షేమాలను తెలుసుకొని విందుల్లో పాల్గొన్నారు. అనంతరం పూర్వ ఉపధ్యాయులు ను శాలువలతో, జ్ఞాపికలను అందించి ఘనంగా సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు టి గణేష్, ఐరన్ నర్సయ్య కొంగల వెంకటి సిహెచ్ రాములు టి రామిరెడ్డి అటెండర్ మల్లేశం పూర్వ విద్యార్థులు కోలా బాలాగౌడ్ పంపరి నాగరాజ్ సంటోల్ల రాజేష్ మిరుదొడ్డి సత్యం ఎస్.కె ఇమామ్ సిహెచ్ రమేష్ డి రాజనర్స్ ఎస్ కె నజీర్ ఎస్ కే షాదుల్ ఎన్ నరేష్ రెడ్డి సురేందర్ రెడ్డి రాజిరెడ్డి కే ఆంజనేయులు జి ఆంజనేయులు, శ్రీకాంత్ సంతోష్ రెడ్డి ఆర్ నర్సింలు బి మధు రజని అంజమ్మ మంజుల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం



పాల్వంచ ప్రజాజ్యోతి జూన్ 29. మండల కేంద్రంలోని బండ రామేశ్వరం పల్లి గ్రామంలోని శివాలయం టెంపుల్ నందు మూడు సీసీ కెమెరాలను దాతలు, ప్రజల సహాయంతో ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి సందర్భంగా మాచారెడ్డి మరియు పాల్వంచ మండల ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ తెలపడం జరిగింది. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన కట్టుదిట్టమైన నిగా, దొంగతనాలు జరగకుండా, గ్రామంలో ప్రధాన వీధులలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని అన్నారు. ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం అదేవిధంగా ప్రతి గ్రామాల్లో ప్రతి టెంపుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా పోలీస్ సిబ్బంది తెలిపారు.

# సహ సంయోజక్‌గా కడెం సాయికుమార్

రామారెడ్డి జూన్ 29 (ప్రజా జ్యోతి) బజరంగ్ దళ్ శౌర్యా ప్రశిక్షణ వర్గ ఇందూర్ విభాగ్ లో రామారెడ్డి కి చెందిన కడెం సాయి కుమార్ ని రామారెడ్డి ప్రఖండ సంయోజక్ నుండి కామారెడ్డి జిల్లా సహ సంయోజక్ గా ఆదివారం నియమించడం జరిగింది. వీరి నియామకన్ని ఆర్ఎస్ఎస్ ఇందూర్ విభాగ్ కార్యవహ దిగంబర్ జీ, బజరంగ్ దళ్ తెలంగాణ ప్రాంత సంయోజక్ శివ రామ్, విశ్వ హిందూ పరిషత్ ఇందూర్ విభాగ్ కార్యదర్శి తమ్మల్ల కృష్ణ , కామారెడ్డి జిల్లా కార్యదర్శి బొల్లి రాజు, సహ కార్యదర్శి ధరి, నియామకం చేయడం జరిగింది.కడెం సాయి కుమార్ గత 6 సంవత్సరాల నుండి బజరంగ్ దళ్ ను బలోపేతం చేయడం చేశారు.వీరి సేవలు రామారెడ్డి ప్రఖండ వ్యాప్తంగా బలోపేతం చేయడంలో కృషి కి జిల్లా స్థాయి బాధ్యత ఇవ్వడం జరిగింది.తెలిపారు.




# తాళం వేసిన ఇంటిలో చోరీ

కామారెడ్డి ప్రతినిధి జూన్ 29 (ప్రజాజ్యోతి) కామారెడ్డి పట్టణంలోని గాంధీ నగర్ లో తాళం వేసిన ఇంటిలోనికి గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళం పగలగొట్టి ఇంటిలో ఉన్న బీరువా తలుపులు తెరిచి అందులో ఉన్నటువంటి బంగారం, వెండి ఆభరణాలను, 50వేల నగదును దొంగిలించుకొని పోయినారని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది. పట్టణ సీఐ తెలిపారు.



# మండల నూతన అధ్యక్షుడిగా మల్లేశం

## పద్మశాలి సంఘం నాగిరెడ్డి మండల నూతన కార్యవర్గం ఎన్నిక

నాగిరెడ్డిపేట్,జూన్ 29(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏర్పాటు చేసినట్టు ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు దేవసాని పోశెట్టి తెలిపారు. నాగిరెడ్డిపేట మండల అధ్యక్షుడిగా మల్లేశం,ఉపాధ్యక్షులుగా లక్ష్మీకాంతం, విఠల్, ప్రధాన కార్యదర్శిగా మంత్రి ఆంజనేయులు, కోశాధికారిగా దుర్గం సాయిలు, సహాయ కార్యదర్శులు మాడ ప్రవీణ్, పద్మ వెంకటేశం ఎన్నికైనట్టు ఆయన తెలిపారు.



# అమిత్ షా పర్యటన దృశ్యమాలిక


















